# పున్నంగి పిట్ట




పి.పి. వరప్రసాదరావు

ఉదయం విచ్చుకొంది. అయినా నా కళ్ళు విచ్చుకోలేదు. మంచం మీద పడి నేను ఇంకా అలా నిద్రపోతూనే ఉన్నాను. రేకుల మీద ఏదో దబ్బునపడి జర్రుమని శబ్దం చేస్తూ జారి కొళాయి నీళ్లు పడుతున్న అక్క పక్కగా పడింది. ఏమిటో అనుకుని అక్క భయపడుతూ అరిచింది.

ఉలిక్కిపడి లేచి పమిట సర్దుకొని కళ్ళు నులుముకొంటూ చూశాను. రంగు రంగుల పిట్ట. నిద్రమత్తు వదిలిపోయింది. అక్క మామూలయిపోయి దానితో అపుడే మాటలు మొదలు పెట్టింది. మంచం నుంచి దిగి నేనూ వెళ్ళి అక్క పక్కగా కూర్చున్నాను.

హరివిల్లులో ఎన్ని రంగులుంటాయో అన్ని రంగులు న్నాయి ఆ పిట్టలో. దూరం నుంచి చూడ్డం ఫోటోల్లో చూడడమే గాని ఇలాంటి రంగు రంగుల వక్షిని చూడడం ఇదే మొదటిసారి. ఎంత చక్కగానో కనువిందు కలిగిస్తోంది.

బాగా భయవడిపోయి దిమ్మరవోయి నిలిచే శక్తి కూడా లేక నేలకానుకునే ఉందా రంగుల పిట్ట.

అమ్మ నాన్న బావ, అక్క, నేను కలసి మొత్తం అయిదు మందికి అది చర్చా విషయం అయిపోయింది. అందరం దాని చుట్టురా మూగాం. ఉదయం కదా మనసంతా అహ్లాదంగా ఉంది. నాన్న దాన్ని వున్నంగి పిట్ట అన్నాడు. కొత్తగా పెళ్ళయి ఇవుడివుడే చనువుగా మాట్లాడ్తున్న బావ కాదు అంటాడు. అయితే అది పాల పిట్ట అన్న విషయం బల్ల గుద్దినట్లు నేను ప్రవేశపెట్టాను. 'కాదులేరా ఆ తోక కింద ఎరువు చూడు' వున్నంగిపిట్టే' అంటాడు నాన్న నన్నుద్దేశించి.

అక్క దోసిలితో నీళ్ళు తీసుకొంది. అక్కా, దాని మీద వరదలు సృష్టించొద్దు కొంచెం చాలు కొంచెం నీళ్ళు తీసుకొని చిలకరించమంటూ జోక్ చేశాను. పిట్ట నంగతి వదిలేసి అక్క నాకేసి కోపంగా చూసింది.

మొత్తానికి కాసిన్ని నీళ్ళు దాని మొహాన చిలకరించాం. కొద్దిగా తేరుకొంది. ముద్దు ముద్దుగా ఉంది. ఎన్నెన్ని రంగులు, ఎంత ఫ్రెస్‌గా ఉన్నాయో? ఆ రంగులు కూడా ఇవుడే పెయింట్ చేసినంతగా ఫ్రెస్‌గా ఉన్నాయి.

బహుశా రతీ మన్మథులు హోలీరే హోలీ అంటూ రంగులు చల్లుకుంటూ వసంతమాసంలో హోలీ వండగ జరువుకొనేటవ్పుడు ఈ వక్షులన్నీ వెళ్ళి రంగుల్లో మునిగి తేలి వచ్చి ఉంటాయి కాబోలు.

'కొంచెం సేవట్లో కోలుకుంటుందిలే అంటాడు బావ. అక్క బావ తిరుమల కెళ్ళేందుకు తహతహ లాడ్తున్నారు. వాళ్ళని తిరుమలవాసుని సన్నిధికి వంపేందుకు గాను కాసేవు ఆ వున్నంగి పిట్టను జామచెట్టు కింద వదిలిపెట్టాం. అది ఇవ్వట్లో ఎగిరేలా లేదు. నిలచోబెడ్తేనే వడిపోతోంది ఇంకేం ఎగరగలదు?

కాకులు ఈ వున్నంగి పిట్టల్ని విపరీతంగా పొడిచి చంపేస్తాయట. వాటి బతుకు పాడుగాను, వర్ణ వివక్ష ఏమిటి? లేకుంటే కాకి అనే ఓ నల్లరంగు వక్షి ఈ పాలపిట్టని పొడిచి పొడిచి చంపడమేమిటి? పోనీ వక్షి నంగతి వదిలేద్దాం. మనిషి ఏం చేశాడో చూద్దాం ఇలా పాలపిట్టలు ప్రాణభయంతో ఇళ్ళలోకి జొరబడ్తాయట శరణు వేడుతూ. ఇవి ఎవుడు ఇళ్ళలోకి వస్తాయా అని ఎదురుచూసే వాళ్ళు రావడం తొందర వీటి గొంతు పిసికి చంపి ఎంచక్కా కాల్చుకు తింటారట. ఈ కథ నాన్న చెప్పాడు. పాలపిట్ట కాదని మందలించాడు కూడా.

నాకు చాలా పావం అన్పించింది. వున్నంగి పిట్ట కొద్దికొద్దిగా కోలుకుంటోంది. అక్క బావ తిరుమలకి బయల్దేరారు. వాళ్ళని బస్ ఎక్కించి నేను ఆఫీసుకెళ్ళాను. వున్నంగి పిట్టని సురక్షితంగా చూసుకోవలసిన బాధ్యత అమ్మ నాన్నలకి అవ్పగించేందుకు తీర్మానం చేసుకున్నామంతా.

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దాని ఊహలతోనే ఆనందంగా గడిచిపోయింది. మధ్యాహ్నం భోజనానికి ఇంటికి కదిలాను. పిట్ట ఎలా ఉందో చూసుకోవాలన్న ఆరాటం. దాన్ని వంజరంలో ఉంచుకొని పెంచుకొంటే బావుంటుంది కదా?



ఒకావిడ: అన్నట్టు మీ పెద్దబ్బాయికి చిన్నవ్పుడు కళ్ళు సరిగా కనిపించేవి కావుగా ఇవ్పుడేం చేస్తున్నాడు.

ఇంకోఆవిడ: వాడికేంటండీ "ఐ స్పెషలిస్ట్"గా రెండు చేతులా ఆర్జిస్తున్నాడు.


ధర్మవురి ఎమ్. మహేష్‌కుమార్

ఇంట్లో అడుగు పెడ్తూనే పిట్టని చూసుకొన్నాను. చాలా బాగా కోలుకుంది. హుషారుగా తిరుగుతోంది. భోంచేద్దువు రమ్మని అమ్మ తొందర చేసింది. భోం చేశాక వున్నంగి పిట్ట నంగతి మర్చిపోయి వెళ్ళిపోయాను.

నాకు చెవ్పుకోదగ్గ జబ్బులేమీ లేవు కాని మతిమరువు అనే మహాజబ్బు మటుకు అలవడింది. ఓఅరె చూద్దం మర్చిపోయానే అన్న నంగతి ఆఫీసు కెళ్ళి ఫైళ్ళు ముందేస్కున్నవుడు గుర్తొంచ్చింది.

ఆ వున్నంగిపిట్టని తల్చుకుంటూ ఓ ఫైల్ రాసి డైరెక్టుగా ఆఫీసరు గారికి వంపించాను. వెంటనే ఆఫీసరు గారినుంచి కబురు 'ఏమిటీ నాన్సెన్స్?' అంటూ కోవంగా ఫైల్ పెట్టారు.

ఏమయిందని ఫైల్ చూస్కుందును కదా నోట్ నిండా వున్నంగిపిట్ట వున్నంగి పిట్ట అంటూ నింపేశాను.



"కళ్ళు లేవు. దరమం సెయ్యండి వుణ్యా ముంటాది" అన్నాడు బిచ్చగాడు.

"నాకున్నదీ ఒక్క కన్నేనయ్యా... అది నీకు దానం చేసి గుడ్డోడ్ని అవ్వమంటావా... భయంగా చూస్తూ అన్నాడు ఒంటికన్ను ఆసామి.

అమలావురం వచ్చిగోళ్ళ సుధ

మళ్ళీ సాయంత్రం ఇంటికి రాబోతుండగా వర్షం మొదలయింది.

'ఇవుడేముటీ అకాల వర్షం' అనుకున్నాను.

ఎండలు నివ్పులు కురిపించే నెలలో సేద దీర్చే శీతల వవనాల వర్షం. చినుకుల్లో తడుస్తూనే ఇంటికి వచ్చాను.

వర్షం మబ్బుల కారణంగా త్వరలో చీకటి వడింది. ఇంటికి చేరేసరికి కరంటు లేదు. ఆ చీకట్లో ఆలోచనలే గాని వున్నంగిపిట్ట గుర్తు లేదు. వెలుగొచ్చిన తర్వాత గాని వున్నంగి పిట్ట గుర్తు లేదు.

'ఎలా ఉంది నాన్న అనడిగితే 'బాగా కోలుకుంది ఎగిరి పోయ్యేందుకు సిద్ధంగా ఉంది' అని బదులిచ్చాడు నాన్న.

'నీకు చూపించి వదిలేదామనుకుని దారంతో కట్టి ఉంచాను' అన్నాడు నాన్న. వరిగెత్తుకెళ్ళి వంచలో చూశాను. దారంతో కట్టి వడెయ్యకుంటే ఎగిరిపోయేదే. బాగా కోలుకుంది. అసలు ఉదయం చచ్చిపోతుందేమో అన్నంత ఘోరంగా ఉంది దాని వరిస్థితి.

ఉదయం నుంచి ఏమైనా తిందా? అనడిగాను. ఏమీ తినలేదట. మనుమల మధ్య కొచ్చినవుడు దిగులుతో ఈ వక్షులు తినడం మానేస్తాయి. ఇంతకు ముందు కూడా ఒకటి రెండు వేరే పిట్టల్ని ఒకటి రెండు రోజులు పెంచినవుడు కూడా అవి గింజలు తినకపోవడంతోనే వాటిని వదిలేశాను.

ఈ వున్నంగి పిట్ట కూడా గింజలు తినకుంటే ఏం చేయగలం? దాన్ని బాధ పెట్టి మనం బాధ వడడం మంచిది కాదు. సంతోషమైన ముగింపు కావాలంటే దాన్ని వదిలేస్తేనే సరిపోతుంది.

ఉదయాన్నే అక్కతో అన్నాను - ఓ కెమెరా కాని ఉండి ఉంటే మన మధ్యలో ఆ వున్నంగి పిట్టని ఫోటో తీయించుకొనేవాళ్ళం కదా! అని.

మళ్ళీ ఇవుడు కూడా అదే ఆలోచన. ఫోటో తీయించుకోవాలన్న కోరిక. కాని ఆ కోరిక ఇవుడు తీరేలా లేదు. ఓ ఫోటో తీయించుకుంటే మళ్ళీ మళ్ళీ ఆ ఫోటో చూసుకుని వున్నంగి పిట్ట మా ఇంటి కొచ్చిన సంగతి నెమరేసుకునేవాళ్ళం కదా!

బాగా చీకటి వడింది. వర్షం తగ్గింది. జామ చెట్టు ఆకుల మీద చినుకులు టవటవ మంటూ వడుతున్నాయ్. వర్షవు తాకిడికి వండిపోయిన వసువువచ్చని జామ ఆకులు రాతి కింద వరిచిన నావరాళ్ళపై టవప్ టప్ మని అప్పుడొకటి అప్పుడొకటి వడుతున్నాయి.

రాత్రికి ఉదయాన్నే వెళ్ళి ఫోటోగ్రాఫర్‌ని పిలుచుకొచ్చి ఓ ఫోటో తీయించుకొని రేవటి సుప్రభాత సమయంలో వున్నంగి పిట్టని స్వేచ్ఛగా గాలిలోకి ఎగరెయ్యాలని నిర్ణయించుకొన్నాను.

మళ్ళీ క్షణంలోనే అమ్మో! ఇంకేమైనా ఉందా' అనిపించింది. రాత్రికి ఏ పిల్లో దొంగచాటుగా వచ్చి వున్నంగి పిట్టని గుటుక్కుమనిపించేస్తేనో!

వక్షి ప్రేమలో నాకు అలాంటి విషాదాన్ని మిగిల్చిన సంఘటనలెన్నో ఇంకా గుర్తున్నాయి. అలా వక్షులు చనిపోయినవుడల్లా నా మనసు మెలికలు తిరిగిన అనుభూతులు మరవుకి రానివి కదా!'

ఛీఛీ చిన్న 'కాండిడా' కెమెరా కొనుక్కున్నా ఎంత బావుండేదో! రెండొందల రూపాయల లోపునే వచ్చేస్తుంది. ఒకసారి అందులో ఆల్‌రెడీగా ఉన్న రీల్ పూర్తయాక ఆ కెమెరా ఇక పనికిరాదు.

చిన్నప్పట్నుంచి ఫొటోగ్రఫీ మీద ఎంతో అభిరుచి నాకు. కాని ఈనాటికి చిన్న కెమెరా కూడా కొనుక్కోలేని ఆర్థిక స్థితి నాది.

సర్లే! ఎలాగయితే అలా జరుగుతుంది అనుకుంటూ దారం చిన్నగా లాగుతూ పిట్టని దగ్గరకు తీసుకున్నాను. నా వేలిని ముక్కుతో లాగుతోంది. పున్నంగి పిట్టని పట్టుకుంటే చాలు నిలవకుండా ఎగిరిపోతోంది. ఎన్నెన్ని రంగులు చీకట్లో మినుకుమంటున్న రేడియం రంగుల్లాన్నాయి.

నాణ్యమైన నలుపు రెక్కలు. ఆ రెక్కల కొనన అనేకమైన రంగులు. ఎంత చక్కని రంగుల కాంబినేషన్. కనుగ్రుడ్ల కిందుగా తెల్లని చుక్కలు. గొంతు దగ్గర మట్టిరంగు. తోక కింద ఎర్రని ఎరుపు. అక్కడక్కడా డామినేటింగ్ కలర్ పసుపు చారికలు. చేతిలో ఉంచుకొని అలా చూస్తూనే ఉన్నాను.

అసలు పున్నంగిపిట్ట ఉదయం చచ్చేలాగుంది. ఇపుడు బాగా చురుకుదయిపోయింది. ముక్కుతో వేలు తెగపొడుస్తోంది. దగ్గరకు తీసుకుంటే వదలలేదన్న కోపం కొద్ది కళ్ళు పొడిచేలాగుంది.

ఎవరు సృష్టించి ఉంటారీ రంగు రంగుల పున్నంగి పిట్టని. అసలీ రంగుల్ని ఎవరు సృష్టించి ఉంటారు. ఏమి లేకుండానే ఎలా పుట్టుకొస్తుందీ వట్టు లాంటి బొచ్చు. రకరకాల ప్రశ్నలు మదిలో మెదులుతున్నాయి.

నా మనస్సు దాహం ఇంకా తీరలేదు. ఇంకాసేపుంచుకొని వదిలేద్దామని నాన్నకు చెప్పాను.

రాత్రి చిక్కనయ్యింది. ఇపుడొదిలేస్తే ఎక్కడికి వెళ్ళగలదు నా బుజ్జి పున్నంగి పిట్ట. ఉదయం వదిలేస్తేనే మంచిది కాని రాత్రికి దాన్ని కాపాడేదెవరు? అప్పటికే దాన్ని అలా వంచలో వదిలేసి ఉంటే ఎలుక పిల్లొకటి దాని రెక్కలు పట్టుకొని లాగుతోందట. మరి ఎలుకే అంత గొడవ చేస్తుంటే పిల్లి ఊరుకుంటుందా!

ఫొటో సంగతి దేవుడెరుగు! దాన్ని అపుడు వదిలిపెట్టేసేందుకే నిర్ణయించుకున్నాను.

పోనీ! ఏమైనా తిననన్నా తింటే వంజరంలో పెట్టి పెంచుకోవచ్చు. దారం తెంపేశాను. గట్టిగా అరిచింది నే వెళ్ళిపోతనన్నట్టు. చల్లగా తీసుకెళ్ళి జామ చెట్టు మీద వదిలేశాను. అంత చీకట్లో అదిపుడు ఎక్కడికీ వెళ్ళలేదు. ఈ రాత్రికి జామచెట్టు మీద గడిపేసి ఉదయం ఎగిరి వెళ్ళిపోతుంది.

మా జామచెట్టు పెద్ద చెట్టేం కాదు. ఇప్పుడిప్పుడే పూత పూస్తున్న ఓ సంవత్సరం వయసున్న చెట్టు. వయసు చిన్నదైనా బాగా ఏపుగా పెరిగింది. ఆ చెట్టు నా బాత్‌రూమ్‌లోకి తొంగి చూస్తుంటుంది. ఆ జామచెట్టుతో మాట్లాడుకుంటూనే స్నానం చేస్తాను నేను.

ఇల్లు అద్దె ఇల్లయినా ఆ మొక్క మేము వచ్చిన తర్వాతే నాటారు. అందుకే ఆ జామ మొక్క సొంతది లాంటి అనుభూతినిస్తుంది. ఇంతింత ఆకులతో రోజు రోజుకూ కుదురుగా పెరుగుతూ వచ్చింది. మా జామ



"మీ ఆయన నా వంక సైటు కొడ్తున్నట్టు చూస్తున్నాడు." ఎదురింటి మీనాక్షితో కంప్లయింట్ చేస్తున్నట్టు చెప్పింది రమణి.

"బహుశా నువ్వు తరచూ 'మా ఆయన ఎందుకూ పనికిరాని వాడని' మీ ఆయన్ని గూర్చి నాతో చెప్పడం మా ఆయన వినుంటాడేమోలే! తక్కున అంది మీనాక్షి.

శ్రీహరికోట — వల్లేటి

మొక్క చూసి అందరూ ఆశ్చర్యపోతారు కూడా ఎంత చక్కగానో పెరిగిందని.

ఓ రోజున స్నానం చేస్తుంటే నా చూపు ఓ దగ్గర టక్కున నిల్చిపోయింది. నా కళ్ళలో ఆనందం చిల్లి ముఖమంతా వెలుగు నిండింది.

జామ పువ్వు! పువ్వులెన్ని ఉన్నాయో కాని జామ పువ్వులో నేనింతవరకు చూడని అందమేదో కన్పించింది. జామ పువ్వునింతవరకు నేనెప్పుడూ శ్రద్ధగా చూడలేదు. ఎంత చక్కగా ఉందని! తెల్లని పువ్వు. ఆ పువ్వులో ప్రపంచంలోని మరో వింత అందం, ఆకర్షణ నన్నాకట్టుకుంది.

అదే అదే ఆ జామ చెట్టు మీదే పున్నంగి పిట్టని వదిలాను. స్వేచ్ఛనిచ్చి రాత్రికి ఉండి ఉదయం వెళ్ళమన్నాను. వంచలో లైట్లార్పేసి ఇంట్లో కొచ్చి కూర్చున్నాను.

టీవీ చూస్తున్నానే గాని అందులో నాకు పున్నంగిపిట్టే కన్పిస్తోంది. ఏదో చెట్టు మీద నుంచి టప్‌మని పడ్డ శబ్దం విన్పించింది.

త్వరగా వంచలోకెళ్ళి లైటేసి చూశాను. క్షేమంగా



ఫ్రండ్: ఏరోయ్! సుబ్రావ్! ఈ మధ్య రెండు చేతులా సంపాదిస్తున్నావటగా? ఎలా?

సు.రా: ఏముందీ! ఉదయం హొటల్లో బియ్యంలో రాళ్ళు ఏరే పని. రాత్రికి రైస్‌మిల్‌లో బియ్యంలో రాళ్ళు కలిపే పని!

వేటపాలెం — కంకిపాటి ప్రభాకరరావు

జామ కొమ్మల మధ్యన గువ్వలా కూర్చుని ఉంది. వర్షం మిగిల్చి వెళ్ళిన సుగంధాల స్పర్శతో పులకరించిపోతోంది.

లైటార్పేసి మళ్ళీ ఇంట్లోకొచ్చి టీవీ చూస్తూ కూర్చున్నాను. భోం చేశాను. పడుకోబోతూండగా మళ్ళీ పున్నంగి పిట్టను పలకరించాను. ఏదైనా ఆపద కల్గినా భయంలేదు. అదిప్పుడు స్వేచ్ఛగాఉంది.

రాత్రి కలలో కూడా పున్నంగి పిట్టే. రకరకాలుగా ఆడుకొన్నాను. ఉదయం లేచి ఆశగా పరిగెత్తే సరికి అపుడే ఎగిరిపోయిందన్న నిజం విన్పించాడు నాన్న. మనసు నన్నాగా బాధగా మూలిగింది.

రాత్రి చలికి ఏం చేసిందో ఏమో?

ఓ ఆనందాన్ని స్వప్నంలా మిగిల్చి వెళ్ళిపోయింది పున్నంగిపిట్ట. బ్రష్ చేస్కుంటుంటే అక్కడెక్కడి నుంచో అరుస్తోంది. ఇంకా చుట్టుప్రక్కలే తిరుగుతోందని నాన్న చెప్తే కళ్ళు దాన్ని వెతుకుతున్నాయి. అయినా అది ఇంకెవరికీ చిక్కదు. నీలాకాశంలోకి ఆనందంగా దూసుకెళ్ళిపోతుంది.

పిచ్చిప్రేమ కదూ? ఈ పక్షి ప్రేమ!

ఎవరైనా చిన్న పిల్లాళ్ళు ఇంటికి వస్తే పున్నంగి పిట్ట కథ చెప్తాను నేను.

అక్క, బావ తిరుమల నుంచివస్తారు. పున్నంగి పిట్ట ఎంత ఆనందం మిగిల్చి వెళ్ళిందీ కథలుగా చెప్తాను నేను.

యూనివర్శిటీ నుంచి తమ్ముడొస్తాడు.

'అప్పుడు పిట్ట మనింట్లోకి వచ్చిందటగా, ఏం చేశారు?' అని ఆత్రంగా అడుగుతాడు పున్తకాలు సర్దుకొంటూ.

'ఓ రోజు పెంచుకొని వదిలేశాం' అని చెప్తాను.

'వంజరంలో పెట్టాల్సింది కదా పెంచుకునేవాళ్ళం' అంటాడు. తమ్ముడు.

వంజరంలో పెట్టినాకూడా ఆనందం మిగలదు. అది గింజలు తినకో మరేదైనా కారణంవలనో ఆ పిట్ట చనిపోయిందనుకోండి, అందరూ మనిషి చచ్చిపోయినట్టు ఏడుస్తారు.

'తప్పు చేశారు-కనీసం దాని కాలికి ఏదైనా రింగ్ తొడగాల్సింది , లేకుంటే దానికి ఇబ్బందిలేకుండా మెడలో ఏదైనా రింగ్ కాని... మరేమైనాగాని తొడగాల్సింది' అంటాడు తమ్ముడు.

అయినా మన పిచ్చిగాని ఎన్ని పున్నంగి పిట్టలని?

అదొక్కటే కాదు కదా మనకి కావలసిన పున్నంగిపిట్ట. అయినా మనం వాటిమీద ప్రేమ కురిపించడమే గాని వాటి ప్రేమ మనమీదికి రాదుకదా?

ఆలోచించే కొద్దీ మనసు చెడిపోతుంది.

అయినా నాకో అనుమానం 'ఇలా పక్షులు అపుడపుడు దెబ్బలు తగిలో, భయపడి మనింటికే వస్తాయా?' అని నా సందేహం బయటేస్తాను.

నాన్న కేసి చూసి తమాషాగా నవ్వుతాడు.

నేను రెట్టించి అదే సందేహం మళ్ళీ నాన్న ముందుంచుతాను.

'రావచ్చు కాని అందరి ఇళ్ళల్లో నీ లాంటి పిచ్చివాళ్ళు ఉండి ఉండరు' నాన్న ఆప్యాయంగా అంటాడు.

●